01ATP20F_01ATP20F.qxd 20-03-2026 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 మార్చి 2026 పేజీలు : 04

# అక్కమ్మ దేవతలకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అమిలినేని దంపతులు

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
- జాతర భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ ఆలయ అభివృద్ధికి హామీ





అక్కమ్మ దేవతల విగ్రహాలు, అక్కమ్మ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని దంపతులు, ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కళ్యాణదుర్గం, మార్చి 20 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన శ్రీ అక్కమ్మ దేవతలు కొండకింద ఆలయం భక్తుల విశ్వాసానికి నిలయంగా వెలుగొందుతోంది. రాజుల కాలంలో నిర్మితమైన ఈ ప్రాచీన ఆలయంలో కొలువుదీరి ఉన్న శ్రీ అక్కమ్మ దేవతలు భక్తుల కోర్కెలను తీర్చే కల్పవల్లిలుగా ప్రజల ఆరాధన పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం అనంతరం నిర్వహించే శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఈసారి భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సతీ సమేతంగా స్వగృహం నుండి అమ్మవారి కలశం, పట్టువస్త్రాలను తీసుకువచ్చి దేవతలకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. ఎమ్మెల్యే స్వంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద శిబిరంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాలతో అభివృద్ధి చెందాలని అమ్మవారి ని ప్రార్థించినట్లు తెలిపారు. కరువు ప్రభావిత ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కాలువ పనులు త్వరితగతిన పూర్తై, 114 చెరువులకు నీరు చేరి ప్రాంతం సస్యశ్యామలం కావాలని మొక్కుకున్నట్లు చెప్పారు. కాలువ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం త్వరగా అందాలని దేవతలను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో అమ్మవారి కృపాకటాక్షాలు కలగడంతో కళ్యాణదుర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. పట్టణంలోని డంప్ యార్డు సమస్యపై పలుమార్లు సూచించినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే జాతర నాటికి ఆలయ ప్రాంగణంలో వంటగది, భోజనశాల నిర్మాణాన్ని స్వంత నిధులతో చేపట్టేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు సతీమణి రమాదేవిని ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బాబుతోనే జాబు గ్యారెంటీను నిజం చేస్తున్నాం

- ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల -ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు
- మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్ - గతేడాది మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టుల భర్తీ
- 6 వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం - 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం
- మాట తప్పిన జగన్, హామీని నిలబెట్టుకున్న లోకేశ్ - ఉద్యోగాల భర్తీ అంటూ యువతకు జగన్ మోసం : మంత్రి సవిత



చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత



పాత్రికేయులతో మాట్లాడుతున్న, మంత్రి సవిత

**సోమందేపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

బాబుతోనే జాబు గ్యారంటీ అనే నినాదాన్ని నిజం చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు . ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను జగన్ మోసం చేస్తే, టీచర్, పోలీసు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి మంత్రి నారా లోకేశ్ మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం చేశామని, ఉగాది సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కోసం దివ్యాంగుల శక్తి పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణం ఇలా అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. మాట నిలబెట్టుకున్న లోకేశ్ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. 10,060 ఉద్యోగాల భర్తీకి ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. ఇది రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు శుభవార్తని . అధికారంలోకి రాగానే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. జగన్ సహా వైసీపీ నాయకులు కోర్టుల్లో ఎన్ని కేసులు వేసినా, వాటిన్నింటినీ అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి నారా లోకేశ్ ను కొనియాడారు. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు. బాబుతోనే జాబ్ గ్యారంటీని అనే నినాదాన్ని మాటలతో సరిపెట్టకుండా నిజం చేస్తున్నామన్నారు. ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని మండిపడ్డారు. ఘనంగా చౌడేశ్వరీ దేవి జాత ర సోమందేపల్లిలో వెలసిన చౌడేశ్వరీ దేవిని మంత్రి సవిత సందర్శించారు. జాతర ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులను అభినందిస్తూ, జాతర సజావుగా నిర్వహణకు ఆలయం వరకూ సీసీ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో రూ.2.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి కల్పన వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంపై చౌడేశ్వరీ దేవి కృప ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, చౌడేశ్వరీ దేవి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గరికపాటి వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాలలు



మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు (ఫైల్)

**అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త**

ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల పై చేసిన వాక్యాలపై విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గరికపాటి నరసింహారావు ఒక కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనంతో పాటు గుడ్డు, దుస్తులు, పుస్తకాలు ఉచితంగా ఇస్తే ఇక చదువు ఏమొస్తుందని, భోజనం మాత్రమే వస్తుందని, చదువుకోవాలనుకున్నప్పుడు మీ తిండి మీరు తినాలని, మీ బట్టలు మీరు తెచ్చుకోవాలని, వీటితోపాటు అనేక వాక్యాలను చేస్తూ పేద విద్యార్థులను చులకనగా చేస్తూ మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పలు చానల్స్ లో కూడా డెబిట్ లు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఒకవైపు విద్యార్థి సంఘాలు, మరొకవైపు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**పిల్లలకు క్షమాపణలు చెప్పాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్**



గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఎ) అనంతపురం కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆయన తనవాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తుంది. ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84 మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి", ఏనాడయిన కార్పొరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై



పరమేష్

మిగతా 4లో...

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత



పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి సవిత



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ మార్చి 20 ప్రభాతవార్త**

పట్టణంలోని బీటీఆర్ కాలనీలోనీ ఎంపీపీ పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మంత్రి ద్విచక్ర వాహనంపై స్వయంగా పాఠశాలకు చేరుకుని పరిశీలనలు నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది.పాఠశాలలో విద్యార్థులతో మంత్రి సవిత ముచ్చటిస్తూ,ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, పాఠ్యాంశాలపై వారి అవగాహన గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మంత్రి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భోజనంలో నాణ్యతలో తేడాలు గమనిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల వంటగది మరియు ఆవరణాన్ని పరిశీలించి, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్ర వాతావరణం ఎంతో ముఖ్యమని తెలిపారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుతను కోరుకున్నా

- జాతరకు స్వంత గ్రామానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా - కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లమ్మ స్వామి జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



రాతిదూళం పోటీలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



గ్రామస్తులతో కలిసి యల్లమ్మ జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

**నల్లచెరువు, మార్చి 20 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి ఆంధ్రప్రదేశ్ను ప్రగతి పథంలో నడిపించే విధంగా ఆశీస్సులు ఇవ్వాలని ఎల్లమ్మ స్వామి దేవతను కోరుకున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఉగాది పండుగ సందర్భంగా నల్లచెరువు మండలం మాజీ మంత్రి సొంత గ్రామమైన ఓరువాయి పంచాయతీలో జరుగుతున్న ఎల్లమ్మ జాతరకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ఆయన కుమారుడు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తోపాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ముందుగా ఓరువాయి పంచాయతీలోని సొంత గ్రామం పల్లె వాండ్లపల్లికి చేరుకుని గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడనుండి ఓరువాయిలో ఎల్లమ్మ స్వామి జాతరకు హాజరయ్యారు. ఎల్లమ్మ స్వామి దేవాలయంలో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే నిర్వహించిన ఎద్దుల బండ్ల పోటీలు, రాతి దూలం పోటీలను గ్రామస్థుల కోరిక మేరకు తలకు తలపాగా ధరించి ఎద్దులను తొలుతూ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డిలు చలుకోలు విసురుతూ ఎద్దులను ఎంతో హుషారుగా పరిగెత్తేలా ప్రారంభించారు. ఇది ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఎద్దుల బండ్ల పోటీలు, రాతి దూలం లాగే పోటీలను వారు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఉగాది పండుగకు తన సొంత గ్రామమైన ఓరువాయి పంచాయతీకి కుటుంబంతో కలిసి తాను ఇక్కడికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనిదని వారి సహాయ సహకారాలు ఎన్నటికి మరువలేనిదన్నారు. ఈ గ్రామ ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయనకు ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మళ్లీ ఇక్కడే పుట్టాలని ఆ దేవతను కోరుకున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పల్లె కుటుంబ సభ్యులు కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రఘునాథరెడ్డి ఓరువాయి పంచాయతీ ప్రజలు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం,మార్చి20, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ నెల ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక శుద్ధి, నియమ నిష్ఠలు, ఉపవాస దీక్షలతో కూడిన మహత్తరమైన కాలమని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా మనసును, ఆత్మను పవిత్రం చేసుకోవడం మాత్రమే కాకుండా, సమాజంలో సేవాభావం, దాతృత్వం, సహనాన్ని పెంపొందించుకోవడానికి ఈ పవిత్ర కాలం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే గొప్ప సందేశాన్ని అందిస్తుందని మంత్రి తెలిపారు.



ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేస్తున్న మంత్రి సత్యకుమార్ ➤

# ఏటేటా సాంప్రదాయ...ఉత్సవాలకు నిమ్మల శ్రీధర్ శ్రీకారం

- జిల్లాస్థాయిలో ...ఉగాది రాతి దూలం లాగుడు పోటీలు.... గోరంట్ల లో ఆదరహో.....
- అశేష జనం మధ్య ఉగాది కానుకగా ఎల్లమ్మ గుడి వద్ద పోటీలు.....
- మంత్రి సవితమ్మ పేరిట సొంత డబ్బుతో వేడుకలు నిర్వహించిన... టిడిపి నేత నిమ్మల శ్రీధర్..



పోటీల్లో పాల్గొన్న ఒంగోలు గిత్తలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ

**గోరంట్ల మార్చి 20 ప్రభాతవార్త.**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల పట్టణం లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద మంత్రి సవితమ్మ అశీసులతో గోరంట్ల మండల టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో రాతి దూలం లాగుడు పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయ నిర్వాహకుల సహకారంతో ప్రత్యేక గ్రౌండ్ ఏర్పాటు చేసి జిల్లాస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలలో రాప్తాడు, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి ప్రాంతాల నుంచి ఈ పోటిల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు గోరంట మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్ చౌదరి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు రవీంద్ర,అమర్, ఎస్ వి నారాయణ ల నేతృతంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ విజేతైన రాప్తాడు మండల బోయ భాస్కర్ కు 30వేలు, రెండవ విజేతైన ధర్మవరం ప్రాంత రవీందర్ రెడ్డికి 20 వేలు, మూడవ విజేతైన చెన్నేకొత్తపల్లి మండల వాసి నాగరాజుకు 10 వేలు నగదు బహుమతి తో పాటు మెమెంటోళ్లను స్థానిక సీఐ బోయ శేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహకుడు టిడిపి నేత నిమ్మల శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తెలుగు సాంప్రదాయాలను కాపాడాలన్న ఉద్దేశంతోపాటు పట్టణ ప్రజల సమక్షంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సైతం ఈ కార్యక్రమాలు చేపట్టాలన్న లక్ష్యంతో మంత్రి సవితమ్మ ఆశీస్సులతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రవీంద్రనాయక్, కురుబ మహేంద్ర, రోహిత్, శ్రీశైలం శ్రీనివాసులు, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

02ATP20_02ATP20.qxd 20-03-2026 PM 10:45 Page 1



# వైభవంగా చౌడేశ్వరి జ్యోతుల మహోత్సవం

- కొటిపిలో ఘనంగా బ్రహ్మరథోత్సవం


కొటిపిలో బ్రహ్మ రథోత్సవం



ఉత్సవం దృశ్యం, పాల్గొన్న నాయకులు శేఖర్ తదితరులు

**హిందూపురం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త**

ఉగాది పండుగ పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారు జాము నుంచి హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో జగన్మాత శ్రీ చౌడేశ్వరి దేవి నవ జ్యోతుల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి దేవాలయం నుంచి ప్రారంభమైన ఉత్సవం ప్రధాన రహదారి మీదుగా శివ బాలయోగి ఆశ్రమం వరకు కొనసాగింది. అక్కడి నుంచి తిరిగి నంది సర్కిల్ సమీపంలో ఉన్న ఆలయం చేరుకోవడంతో ఉత్సవం ముగిసింది. ఈ సందర్భంగా జ్యోతులను ధరించిన నృత్యం చేస్తూ చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పామిశెట్టి చంద్రశేఖర్, మంచాల మారుతి తదితర నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా హిందూపురం మండలంలోని కొటిపిలో వెలసిన చౌడేశ్వరి దేవి బ్రహ్మరథోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## చిన్నారి కేయాన్ష్ వైద్యానికి రూ.10 వేల ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, మార్చి 20 ప్రభాతవార్త**

అరుదైన ఎస్ఎంఏ టైప్-2 వ్యాధితో పోరాడుతున్న లేపాక్షికి చెందిన చిన్నారి కేయాన్ష్‌ను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. తాజాగా చిలమత్తూరు మండలం ఆరుమాకులపల్లి గ్రామానికి చెందిన రంగప్ప కుటుంబ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. బాలుడి ప్రాణాలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు పడుతున్న వేదనను చూసి చలించి వారు శుక్రవారం తమ వంతు సహాయంగా 10 వేల రూపాయల నగదును నేరుగా లేపాక్షిలోని వారి నివాసానికి వెళ్లి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి కేయాన్ష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఈ బాలుడిని కాపాడుకునేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు స్పందించి ఆర్థికంగా అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గలిబిపల్లి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు ట్రాఫిక్‌పై అవగాహన


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**లేపాక్షి, మార్చి 20 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం టోల్ ప్లాజా జాతీయ రహదారిపై శుక్రవారం హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ వాహన చోదకులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ పలు సూచనలు సలహాలను అందజేశారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్లు నడిపేవారు విధిగా సీట్ బెల్ట్‌ను ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అతి వేగంగా వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఈ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్నఅధికారులు, నాయకులు


తోటలను పరిశిస్తున్న నాయకులు దృశ్యం

**అమరాపురం మార్చి 20 ప్రభాతవార్త**

మండలంలో ఈనెల 18 తేదీన అకాల వర్షం పడి వీదురుగాలులు వడగండ్ల వాన పడి అగ్రహారం, వలస, హేమావతి, తమ్మడేపల్లి గ్రామాలలో గల రైతులకు వక్క,తమలపాకు, దానిమ్మ, బొప్పాయి, మామిడి, రాగి పంటలకు అపార పంటనష్టం వాటిల్లింది. ఈ సమాచారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాలమేరకు దెబ్బతిన్న తోటలను పరిశీలించడానికి ఉద్యాన అధికారి మహేష్ విచ్చేసి పరిశీలించారు. పై గ్రామాలలో రైతులకు అపార పంట నష్టం వాటిలిందని రైతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని టిడిపి నాయకులు కోరారు. నష్టపోయిన ప్రతి రైతులకు న్యాయం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈ కృష్ణమూర్తి, మాజీ టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, అమరాపురం మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల టిడిపి క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లింగరాజ్ , బిఎస్ నాగరాజు, నిరంజన్ పాల్గొని రైతులకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలను తనిఖీ చేసిన తహసిల్దార్

**రాయదుర్గం మార్చి 20 ప్రభాతవార్త**


హెచ్.పీ గ్యాస్ ఆఫీసులో తనిఖీ చేస్తున్న తహసిల్దార్ హరికుమార్

గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ బుకింగ్ చేసిన రెండు రోజుల్లోనే వినియోగదారులకు అందించి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని తహసిల్దార్ హరి కుమార్ గ్యాస్ ఏజెన్సీలకు సూచించారు శుక్రవారం సాయంకాలం పట్టణంలోని హెచ్.పీ గ్యాస్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలను సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేశారు ఎంతమంది బుక్ చేసుకున్నారు ఎంతమందికి డెలివరీ చేశారని విషయాలను అడిగి తెలుసుకున్నారు హెచ్.పీ గ్యాస్ గోడౌన్ లో స్టాక్ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు ఇండియన్ గ్యాస్ ఒకరోజు గ్యాప్ తో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తాహ సిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా తాహ సిల్దారు వెంట డిటి శ్యాం పాల్గొన్నారు

## మంత్రి సవితను, ఎంపీ బీకే పార్థను సన్మానించిన, సీసీ హరిదాస్



మంత్రి సవిత,ఎంపీ బీకే పార్థ ను సన్మానిస్తున్న సిసి హరిదాసు

**సోమందేపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

దక్షిణ భారతదేశంలో తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి హాజరయ్యారు ఈ సందర్భంగా సి సి హరీ దాస్ దుశ్శాలువతో పూలమాలతో సన్మానించి స్వీట్ బాక్స్ లు అందజేసి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు శుక్రవారం ఉదయాన్నే ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతులు వేడుకలలో పాల్గొని కార్యక్రమా లను వీక్షించడానికి వేలాదిమంది భక్తాదులు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమా లను తిలకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా దీవించాలని ఆ అమ్మవారిని కోరినట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డి సి ఈశ్వరయ్య,బీకే తనయుడు యువ నాయకుడు సాయికళ్యాణ్ , ఎంపీ అల్లుడు శశిభూషణ్ పటేల్, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగనా గోపాల్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు గట్టు మహేంద్ర , మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అశేష జనవాహినితో వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం

అమ్మవారి జ్యోతులను దర్శించుకున్న మంత్రులు, ఎంపీలు,


పూజల్లో పాల్గొన్న ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, సిసి హరిదాస్

**సోమందేపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవం సోమందేపల్లి మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖల మంత్రి సవితమ్మ , వైయస్సార్ పార్టీ మాజీ మంత్రి శ్రీ చరణ్, టిడిపి పార్టీ నిమ్మల క్రిష్టప్ప , హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, యువ నాయకుడు సాయి కళ్యాణ్ ,అమ్మవారిని దర్శించుకుని. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి జ్యోతుల ప్రదర్శనను తిలకించారు .సోమందేపల్లి మండల కేంద్రం లో ఇప్పటికే సుమారు 3 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. భక్తుల కోరిక మేరకు జ్యోతులు మోసే పూర్వపు కట్ట అభివృద్ధి కోసం రూ.10 లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఆకాంక్షించారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, అమ్మవార గుడి ప్రాంతంలో డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేయాలని ఆలయ ధర్మకర్త డి సి ఈశ్వరయ్య తొగట వీర క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు సి సి హరిదాస్ లు వెంటనే 15 లక్షలు నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు ఈ సందర్భంగా తొగట వీర చిత్రియు కులస్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ, జ్యోతి కమిటీ, వారు అందజేశారు జ్యోతుల మహోత్సవంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు వేలాదిమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ, ఎస్సై సుధాకర్ యాదవ్, గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.....

## రత్నగిరి శ్రీకొల్లాపూరీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**రొళ్ల మార్చి 20(ప్రభాతవార్త)**



మండలంలోని రత్నగిరిలో వెలసిన శ్రీ కొల్లాపూరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 నుంచి 13 వరకు జరుపనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. అందులో భాగంగా 5న ఆదివారం రాత్రి అమ్మవారి జలధి ఉత్సవం,రథ కళశారోహణ. 6న బ్రహ్మరథోత్సవం, హారతులు, రాత్రి మహారథోత్సవం, ధూళికోత్సవం,7న ఉదయం వసంతోత్సవం, గంగాపూజ, హారతులు, 8 తేదీ నుంచి 11 వ తేదీ వరకు భక్తాదులచే హారతులు మరియు అమ్మవారికి ప్రతిదినం నానా విశేష పూజాలు.12న పోతులరాజు గారిచే ఇతర కార్యక్రమములు,13 సోమవారం రాత్రి 900 గంటలకు పోతులరాజు గారిచే భండారు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

## పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష వాయిదా

**కొత్త చెరువు మార్చి 20 ప్రభాతవార్త**

రాష్ట్ర డైరెక్టర్ , ప్రభుత్వ పరీక్షల విభాగం ఉత్తర్వులు మేరకు మార్చి 21వ తేదీ రంజాన్ పండగ పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించడం జరిగింది కావున 21వ తేదీ జరగవలసిన ఇంగ్లీష్ పరీక్ష ఏప్రిల్ 2వ తేదీ ఉదయం 9: 30 నుంచి మధ్యాహ్నం 12 :45 వరకు నిర్వహించడం జరుగుతుందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు.జిల్లాలో ఈ మార్పులు విద్యార్థులకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు అలాగే డిప్యూటీ డిఇఓ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, చీఫ్ సూపరెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ ఇన్విజిలేటర్లు ఏప్రిల్ రెండవ తేదీ పరీక్ష విధులకు హాజరుకావాలని కోరారు.

## పంట నష్టం వివరాల సమగ్ర నివేదికలు తయారు చేయండి

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య

**బత్తలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**


దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్ కృష్ణయ్య

మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు ఎంత మేరకు రైతులు నష్టపోయారో సమగ్ర నివేధికలను అందజేయాలని కిందస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన గ్రామాలలో సాంకేతిక శాస్త్రవేత్త రామసుబ్బయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే కాక జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల వివరాలను, రైతులు సాగు చేసిన పంటలు, అకాల వర్షాల వల్ల ఎంత మేరకు నష్టపోయాయో సమగ్ర నివేధికను పంపాలని కిందస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అర్హులైన రైతులకు ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్న పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామాలలో పర్యటించిన వారు రైతులతో పంట నష్టం గురించి ఆరా తీశారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే గతి అంటూ రైతులు కన్నీరు పెట్టుకున్నారు. వారి వెంట తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ నరసింహనాయుడు. ముండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత రెడ్డి. రవి బాలరాజు నాయక్, రాగిరి సోమశేఖర్లతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టిడిపి నేతలు

పంట నష్టంపై పరిటాల శ్రీరామ్ ఆరా


పంట నష్టపోయిన రైతును పరామర్శిస్తున్న టిడిపి నేతలు

**బత్తలపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

గత రెండు రోజుల క్రితం అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టం పై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం నాడు పంటల సాగు చేసిన రైతులను టిడిపి నేతలు ఆయా గ్రామాలకు వెళ్లి పరామర్శించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వారు పంట నష్టపోయిన రైతులు వివరాలను దెబ్బతిన్న పంటల సాగు వివరాలను నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రైతులు గాలి వాన పిడుగులు వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రూ" లక్షల్లో నష్టం వాటిల్లందని ప్రభుత్వం ఆదుకోవాలని పరిటాల శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పంట నష్టపరిహారం పై సంబంధిత అధికారులతో చర్చించి పంటలు కోల్పోయిన అన్నదాతను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో, అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులకు వెంటనే ఫోన్ చేసి పంట నష్టపరిహారం పై నివేదికలు తయారు చేయాలని సూచించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో కూడా మండలంలో జరిగిన పంట నష్టం పై రైతులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల సురేంద్ర నాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్య ప్ప, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సింగిల్ డైరెక్టర్ రవి, విశ్వనాథ్,పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు,కేశవ, చౌదరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమ్మాల చంద్రశేఖర్, ఆంజనేయులు, జయచంద్ర నాయుడు, నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షనీయం

మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు

**పెనుకొండ మార్చి 20 ప్రభాతవార్త**


రంగేపల్లి నాగరాజు

ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉగాది సందర్భంగా యువత ఆశయాలను గౌరవిస్తూ,వారికి ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం 10060 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం హర్షణీయమని అందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పెనుకొండ నియోజకవర్గం జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఈ ఉగాది ఆశల అవకాశాలు తీసుకొచ్చిన ఒక కొత్త ఆరంభం అని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వార 16 వేల ఉద్యోగాలు,6 వేలు కానిస్టేబుల్ ఉద్యోగాలు, వివిధ శాఖల్లో 9 వేలు ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం సచివాలయ ఉద్యోగులు మాత్రమే విడుదల చేసింది అని,వారు తీసుకు వచ్చిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్టు మోసపూరిత ప్రకటనలు చేసింది అని తెలిపారు.గతంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడూ విడుదల చేస్తారో తెలియక వేల రూపాయలు కోచింగ్ సెంటర్లకు నిరుద్యోగులు ఖర్చు చేసే వారు,నేడు కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం అని తెలపడం పట్ల ఆనందం వ్యక్తం చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, నారా లోకేష్ బాబుకు నిరుద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా ముత్యాల పల్లకి మహోత్సవం


పురవీధుల్లో ఊరేగిస్తున్న ముత్యాల పల్లకి మహోత్సవం

**డి.హిరేహాళ్ మార్చి 20 ప్రభాతవార్త**

ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారి ముత్యాల పల్లకి ఉత్సవాలను గ్రామ పెద్దలు, ఎంపీటీసీ గంగాధర, స్వామివారి భక్తమండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. డి.హిరేహాళ్ మండలంలో ప్రసిద్ధి చెందిన మురడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను ముందస్తుగా జరుపుకునే ముత్యాల పల్లకి ఉత్సవాలను గ్రామ పురవీధుల్లో భక్తుల కోలాహలం మధ్య వైభవంగా సాగింది. వేకువ జామునే మూలవిరాట్ ఆంజనేయస్వామి వారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విశ్వక్సేన ఆరాధన, ప్రధాన కలశస్థాపన, పరివరార్థ, మహానివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. పూజల అనంతరం రాత్రి స్వామివారి పల్లకి మహోత్సవమును గ్రామంలో ఊరేగింపుకు తీసుకెళ్ళి ఊరేగింపు అనంతరం ముత్యాలపల్లికిని స్వామివారి ఆలయంకు చేర్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్.ఐ. గురుప్రసాద్‌రెడ్డి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్, మార్చి 20, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకటన మాత్రమే కాకుండా నిరుద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చే ఉద్యోగ భరోసా అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకటన రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉగాది,రంజాన్ మాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రత్యేక కానుక అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదలపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మీడియా ద్వారా పలు విషయాలను వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా ఉద్యోగాల కల్పన జరగాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో నారా లోకేష్ నిరుద్యోగుల సమస్యల గురించి తెలుసుకున్నారన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క టీచర్ పోస్ట్ అయినా భర్తీ చేశారా అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నించారు. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యలే కాకుండా ఎన్సిఆర్బి నివేదిక ప్రకారం ఉపాధి లేక 4100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన తొట్ల గంగాధర్

**పుట్టపర్తి టౌన్, మార్చి 20, ప్రభాతవార్త**


ఆర్థిక సహాయం అందజేస్తున్న తొట్ల గంగాధర్

పుట్టపర్తి మండలం రాచు వారి పల్లిలో జనసేన కార్యకర్త చంద్ర సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమయ్యా రు. శుక్రవారం జనసేన సభ్యత్వాల కోసం గ్రామంలో జనసేన నాయకులు సభ్యత్వాలు చేయించడానికి వారి ఇంటికి వెళ్లిన సమయంలో గత 4 సంవత్సరాల నుండి పార్టీలో ఉండి కష్టపడుతున్న తనను పార్టీ నాయకులు ఈ సమయంలో పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని చంద్ర తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న పుట్టపర్తి జనసేన నాయకులు తొట్ల గంగాధర్ వెంటనే స్పందించిన రాచువారి పల్లి గ్రామానికి వెళ్లి చంద్రను పరామర్శించి, వైద్య అవసరాల నిమత్తం 10,000 ఆర్థిక సాయం అందించి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకలఈశ్వర్,వెంకటేష్ నాయక్, రాము, మురళి, రామాంజి, రమణ, నారాయణ, ఖాజావలి, ఉదయ్ పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి, భరత నాట్యం


ప్రతిభ కనబరచిన కళాకారులకు జ్ఞాపికను అందజేసిన దృశ్యం

**ధర్మవరంటౌన్ , మార్చి 20 ప్రభాతవార్త**

పట్టణంలోని కొత్తపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురష్కరించుకుని లలిత నాట్యకళానికేతన్ గురువులు, శిష్యబృందం నిర్వహించిన కూచిపూడి, భరతనాట్యం పలువురిని ఆకట్టుకుంది.నాట్యగురువులు బాబూబాలాజీ, కమలాబాలాజీ, రామలాలిత్య, 20 మంది శిష్యబృందం కలిసి భరతనాట్యం, కూచిపూడినాట్య ప్రదర్శన చేశారు. ఇందులో 10 మంది కళాకారులు మొదటిసారి నాట్యప్రదర్శన చేశారు. అదేవిధంగా అన్నమయ్య, త్యాగయ్య, పురందరాసు, రామదాసు, కీర్తనలకు చిన్నారులు నాట్యం చేశారు. ఆలయకమిటిసభ్యులు నాట్యకళాకారులకు షీల్డ్ అందజేసి సత్కరించారు.

## ఒక్కరోజు నిరాహారదీక్షను జయప్రదం చేయండి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపిజయచంద్రారెడ్డి



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి

**ధర్మవరంటౌన్, మార్చి 20 ప్రభాతవార్త**

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఒక్క రోజు నిరాహారదీక్షను జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపిజయచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ....ఉద్యోగ, ఉపాధ్యాయుల పీఆర్సీ ఏర్పాటు, పెండింగ్ డీఏలు, బకాయిలు చెల్లింపులు, మెమో నెంబరు 57 వర్తింపు, సీపీఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 24న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరాహారదీక్షలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రధానంగా 29శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల,ఫెన్సనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తదితర డిమాండ్లను పరిష్కారించాలన్నారు.. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణనాయక్, జిల్లాకార్యదర్శులు అమర్ నారాయణరెడ్డి, నాగేంద్రమ్మ, లతాదేవి, దర్మవరం డివిజన్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, పెదకోట్ల సురేష్, గడ్డం రామ్మోహన్, రామాంజినేయులు, కృష్ణతేజ, సాయి గణేశ్,శివారెడ్డి, ప్రదీప్, నారాయణస్వామి, రవిశేఖరా, సంజీవ్ పాల్గొన్నారు..

## 23 నుంచి ఇంటర్ మీడియట్ మూల్యాంకనం

**కొత్తచెరువు మార్చి 20 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు 18వ తేదీకి నాటికి ప్రశాంతంగా ముగిసాయి అనంతరం ఈనెల 23వ తేదీ నుంచి కొత్తచెరువు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ మూల్యాంకనం క్యాంపు నిర్వహించబడును అని డిఐ ఈ ఓ చెన్న కేశవ ప్రసాద్ తెలిపారు ఈనెల 21వ తేదీ నుంచి మూల్యాంకనం జరగవలసి ఉండగా రంజాన్ పండగ సందర్భంగా సెలవుదినంగా ప్రకటించడంతో ఈనెల 22వ తేదీ ఆదివారం కావడంతో 23వ తేదీ సోమవారం నుంచి ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్ సబ్జెక్టులు స్పాట్ వేల్యూషన్ క్యాంపు నిర్వహించబడ నీ తెలిపారు సంబంధిత సబ్జెక్టుకు చెందిన స్క్రూటీనైజర్స్ సోమవారం నుంచి హాజరుకావాలని ఆయన సూచించారు హాజరుకాని అధ్యాపకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

03ATP20_03ATP20.qxd 20-03-2026 PM 10:58 Page 1



# అకాల వర్షం.. అపార నష్టం

## - గాలివానకు చేతికొచ్చిన పంటలు నేలపాలై నష్టపోయిన పండ్ల తోటల రైతులు
## - అకాల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన

పామిడి, మార్చి 20 ప్రభాతవార్త

వేసవి తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు వర్షాలు కురిశాయని సంతోషపడేలోపు హోరు గాలితో కురిసిన అకాల వర్షం ప్రభావం మండ లంలోని రైతులను బాగా కృంగదీసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు రోజుల క్రితం పెద్దగా ఈదురు గాలులు వీచి వర్షం కురు వటంతో పలుచోట్ల అరటి, నిమ్మ, మామిడి పండ్ల తోటల్లో ఏపుగా విరగ గాసిన కాయలు నేలరాలగా కొమ్మలు విరిగి నేలకూలటం కొన్నిచోట్ల చెట్లకు చెట్లే వేళ్ళతో సహా చొచ్చుకొ చ్చాయి. చేతికొచ్చిన పంటలు నేలపాలవ్వటం జరిగిన నష్టాన్ని చూసి ఆవేదన చెందుతూ వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని ప్రతిఏటా రుణాలు చేసిన సాగు చేస్తున్నామని అతివృష్టి అనావృష్టి ప్రతిసారి మమ్మల్ని కృంగదీస్తోందని వాపోతున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అప్పులు చేసి పండ్ల తోటలను సాగు చేస్తున్న మాకు ప్రకృతి దారుణమైన దెబ్బ కొట్టిందం టున్నారు. పామిడికి చెందిన పాటిల్ శ్రీనాథ్‌రెడ్డి అతని తల్లి విజయలక్ష్మి వారికి ఉన్నటువంటి 6 ఎకరాల భూమిలో 320 మామిడి చెట్లను సంరక్షిం చుకుంటుండగా పెద్దగా వీచిన ఈదురు గాలులతో కూడిన ఆకాల వర్షం వారి కి తీవ్ర నష్టాన్ని మిగిల్చినట్లైంది. మామిడి చెట్లు కాయలతో కళకళలా డుతుండ టంతో ఈసారి దిగు బడి అధికంగా వస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న నేపద్యం లో ఈదురు గాలులు వీచి కురిసిన వర్షానికి రెండు చెట్లు నేలకొరగటం కాయలన్నీ రాలిపోవటం కారణ ంగా దాదాపు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని కన్నీటిపర్యంతం చెందారు. వ్యవ సాయ హార్టికల్చర్ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదించి మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నారు.



నేలకొరిగిన మామిడి చెట్లు.



నేలరాలిన మామిడి కాయలను చూపిస్తున్న రైతు పాటిల్ శ్రీనాథ్‌రెడ్డి.

# నేడు జరిగే ఇంగ్లీష్ పేపర్ పరీక్ష ఏప్రిల్ 2కు మార్పు

## - విద్యార్థులు గమనించాలి - జిల్లా విద్యాశాఖ అధికారి విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో భాగంగా ఈనెల 21న (శనివారం) జరగవలసిన తృతీయ భాష ఇంగ్లీష్ పరీక్ష (పేపర్ కోడ్లు 13ఇ, 14ఇ)కు సంబంధించి తేదీ మార్పు జరిగిందని, దీనిని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు గమనించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ..ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడానికి ప్రభుత్వం షెడ్యూల్ ను విడుదల చేసిందన్నారు. ఆ షెడ్యూల్ ప్రకారంగా పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో..ఈనెల 21వ తేదీ రంజాన్ పండుగ రావడంతో ఆరోజు జరగాల్సిన తృతీయ భాష ఇంగ్లీష్ పరీక్ష (పేపర్ కోడ్లు 13ఇ, 14ఇ)ను ఏప్రిల్ 2న (గురువారం) ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా (ఈనెల 21) శనివారం జరగాల్సిన ఓపెన్ స్కూల్ పదో తరగతి గణితము, 223 భారతీయ సంస్కృతి, వారసత్వ పరీక్షలను ఈనెల 30వ తేదీ 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలి పారు. కావున ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు మరి యు ప్రధానోపాధ్యాయులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సంబంధిత విద్యార్థులు, ప్రధానోపా ధ్యాయులు, పర్యవేక్షకులు పరీక్ష సమయానికి ముందు గానే పరీక్షా కేంద్రాలకు హాజరై, పరీక్షను సజావుగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న డిఇఓ యం.ప్రసాద్‌బాబు

# ఆంధ్రప్రదేశ్‌లో జాబ్ క్యాలెండర్ జాత

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక చదువుకున్న చదువుకు విలువలు లేక 80 మంది నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబ పోషణకు సరి సరిపడక అనేక కష్టాలతో ఆత్మ హత్యలుకు పాల్పడే రోజులు జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిందని టిఎన్ ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కాలంలో డిఎస్సీ ద్వారా రెండో సారి కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబుకీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విడతలు వారిగా నోటిఫికేషన్ వివరాలు మొదట 15 మే 2026 ఉన్నత విద్య 1500 పోస్టులు, రెండో విడుత 15 ఆగష్టు 2026 పోస్టులు 3797 (గ్రూప్-1, హోమ్ వెల్ఫేర్, ఈఎఫ్ఎస్‌టి, ప్లానింగ్, పరిశ్రమలు, లేజర్, జువైనల్, మూడో విడుత 15 సెప్టెంబర్ 2026 1759 పోస్టులు (గ్రూప్-2, ఇంజనీరింగ్, మైన్స్, ఎక్సైజ్, ఏఎంవీ, నాలుగో విడుత 15 అక్టోబర్ 2026 పోస్టులు 3004 డిఎస్సీ డైట్, ఎస్‌సిఈఆర్‌టి, ఇంటర్ విద్యా, లైబ్రరియన్ మొత్తం పోస్టులు 10,0 60 రాష్ట్రంలో విద్యార్థులకు నిరుద్యోగ యువతకు పూర్తిగా కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అండగా ఉంటూ వారి అనేక సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయం అంటున్నా నారా లోకేష్.



బండి పరశురామ్

# అకాల వర్షాలకు నష్టమైన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి

బుక్కరాయసముద్రం మార్చి 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలో అకాల వర్షాలకు, ఈదురు గాలుల వలన దెబ్బతిన్న అరటి, మామిడి తోటలను జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి సందర్శించారు. శుక్రవారం మండల పరిదిలోని పసులూరు, ఏడావులపర్తి గ్రామాల్లో పర్యటించారు. వారి వెంట రేకులకుంట ఉద్యాన పరిశోదన కేంద్రం శాస్త్రవేత్త ఓంప్రసాద్, మండల ఉద్యాన అధికారి శైలజ తో కలసి దెబ్బతిన్న తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగినది. పసులూరులో రైతు పెద్దన్న మామిడితోటలో పిందెలు రాలినట్లు తెలియడంతో తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఇలాంటి విపత్తులు పరిస్థితులలో రైతులు ముందస్తుగా సమగ్ర యాజమాన్య పద్దతుల్లో భాగంగా మామిడి ఫ్రూట్ కవర్స్ కట్టుకోవడం వలన కాయకు సపోర్టుగా ఉంటూ నాణ్యమైన దిగుబడి రావడానికి దోహదపడుతుంది. రైతులు సరైయిన సమయంలో కొమ్మలు కత్తిరింపు చేసుకున్న తరువాత ఫర్టిలైజర్స్ ఇరిగేషన్ నెలవారిగా క్రమ పద్దతుల్లో వినియోగిం చుకోవాలి. ఏడావులపర్తి మనీషారెడ్డి కి చెందిన అరటితోట ఈదురగాలులకు పడిపోయినది. వాటి అంచనా వేస్తూ రైతులకు ఇలాంటి సమయంలో ముందస్తుగా నాణ్యమైన కర్రలను సపోర్టుగా పెట్టుకోవాల న్నారు. గాలి నిరోధక పంట అయిన అవిసే పంటను అరటి చుట్టూ వేసుకోవడం వలన గాలు ల సమయంలో పంట నష్టం జరగ కుండా, పిలకలు కూడ ప్రధాన మొక్కతో పాటు ఒకటి లేదా రెండుమాత్రమే ఉండేవి ధంగా రైతులు పాటించాలని సలహా ఇవ్వడం జరిగింది. గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందికి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తూ 33 % కంటే ఎక్కువ డ్యామేజ్ అయిన రైతుల వివరాలు సేకరించి నివేదికలను తయారు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.




మామిడి తోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి

# దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించిన..ఎ ఓ

బుక్కరాయసముద్రం మార్చి 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన మండల వ్యవసాయఅధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, శాస్త్రవేత్తల శశికల మండలంలోని జంతులూరు, చెదుళ్ళ తదితర గ్రామాల్లో పర్యటించి దాదాపు 45 హెక్టార్లలో మొక్కజొన్న పంట నష్టం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వం తరుపున నష్టపరిహారం కొరకు ప్రతిపాదనలు పంపెదమని తెలియజేశారు. రైతులు లీటర్ నీటికి 4 ఎంఎల్ పొటాషి యం, నైట్రేట్ ద్రావణంను పిచికారి చేయాలన్నారు. లేదా 19:19:19 ను నాలుగు ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని నష్టపరిహారం కొరకు ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపు తామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రైతుసేవా కేంద్రం ఇంచార్జిలు ఇర్ఫాన్, శ్రీదేవి, రైతులు నారాయణస్వామి, చెన్నప్ప, మల్లికార్జున, ఎల్లప్ప, తిరుపాలు, దివాకర్ తదితిరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి

# " కడపటి యుద్ధం" నవల ఆవిష్కరణ సభకు ఆహ్వానం

అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, శప్త భూమి నవలా రచయిత బండి నారాయణ స్వామి రచించిన మరో చారిత్రక నవల 'కడపటి యుద్ధం' పుస్తకాన్ని ఎన్‌జీఓ హోంలో మార్చి 22, ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఈ పుస్తక పరిచయ సభలో భూమన్, గోరటి వెంకన్న, లక్ష్మినరసయ్య, నాగోలు కృష్ణారెడ్డి, అంబటి సురేంద్రరాజు, తూముచర్ల రాజారామ్, శ్వేత (అజుపబ్లికేషన్స్), వెంకటకృష్ణ, మారుతీ పౌరోహితం, వర్దెల్లి మురళీ, ఉప్పరపాటి వెంకటేశులు, డా.వెంకటరామిరెడ్డి, అంకే శ్రీనివాసులు, పెరందేవి, చిలుకూరి దీవెన తదితర రచయితలు పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని అజు పబ్లికేషన్స్ ప్రచురించారని తెలిపారు. రోమ్‌నగరానికి మించిన హంపి నగర వైభవాన్ని, తళ్లికోట యుద్ధంలో నేలమట్టం అయిన విజ య నగర సామ్రాజ్య నాగరికత విషాదా న్ని అద్భుతంగా చిత్రించిన నవల కడపటి యుద్ధం అన్నారు. కార్యక్రమం చివరిలో సాయంత్రం 5గంటలకు రచయితతో ముఖా ముఖి ఉంటుందన్నారు. నవలపై ప్రశ్నలు అడగాలి అనుకున్న వారు ఇందు పాల్గొనవచ్చు అని, విమర్శకులు అన్నారు. స్పందన అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు అందరూ అహ్వానితులే అన్నారు.



కడపటి యుద్ధం నవల ఆహ్వాన పత్రిక

# భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ అక్కమ్మ దేవతల జాతర

కళ్యాణదుర్గం, మార్చి 20 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణ సమీప తూర్పు వైపున కొండకింద ఆలయంలో కొలువుదీరిన శ్రీ అక్కమ్మ దేవతలు ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా వెలుగొందుతూ కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సుభిక్షంగా కాపాడుతున్న దేవతలుగా భక్తుల పూజలు అందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం అనంతరం నిర్వహించే శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఈసారి భక్తజన సందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. అక్కమ్మ దేవతలను కోర్కెలు తీర్చే అమ్మవారిగా విశ్వసించే భక్తులు ఆంధ్ర-కర్ణాటక ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి జాతరలో పాల్గొన్నారు. మొక్కు బడులు ఉన్న భక్తులు ఉపవాస దీక్షతో మండుటెండలను లెక్కచేయ కుండా అలంకరించిన బోనాలను కాలినడకన ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి భక్తిపూర్వకంగా సమర్పించారు. తమ కోరికలు నెరవేరిన సందర్భంగా భక్తు లు వెండి గొడుగులు, వెండి ఊయలలు వంటి విలువైన కానుకలను దేవత లకు సమర్పించడం విశేషంగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో ప్రత్యేక బాల్కేడింగ్ ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాంగణం దుకాణాలతో కళకళలాడగా, ఉచిత అన్నప్రసాద వితరణ కేంద్రాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మండుటెండలను దృష్టి లో ఉంచుకొని దారి పొడవునా ఏర్పాటు చేసిన చలివేంద్రాలు భక్తులకు ఉపశ మనం కలిగించాయి. స్వచ్ఛంద సేవా సంస్థలు మొక్కలను పం పిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాయి. ఇక చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, జెయింట్ వీల్ వంటి వినోద కార్యక్రమాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందర్శకులను అలరించాయి. మొత్తం మీద భక్తి, ఆనందం, ఉత్సాహం కలిసిన ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఘనంగా ముగిసింది.



ఆలయంలో వెలసిన శ్రీ అక్కమ్మ దేవతలు

# అక్కమాంబ జాతరకు కట్టుదిట్టమైన పహారా - భద్రతా ఏర్పాట్లు డ్రోన్లతో నిఘా

అనంతపురం క్రైమ్ మార్చి 20, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ అక్కమాంబ జాతరకు పోలీసులు కట్టుదిట్టమైన పహారా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతరకు వేలాది మంది భక్తులు హాజరు కావటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. శ్రీ అక్కమాంబ దేవాలయ పరిసరాలు, రద్దీ కూడళ్లలో డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించారు. మాబ్ కంట్రోల్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ ప్రదేశాలలోని పరిస్థితులను పర్యవేక్షిం చారు. పట్టణంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పోలీసు బలగాల ను మోహరించారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్స్ ను కూడా విధుల్లో ఉంచారు. జాతరలో పాల్గొనే భక్తులు సహకరించాలని పోలీసులు కోరారు. అనుమానా స్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని అధికా రులు విజ్ఞప్తి చేశారు.



డ్రోన్లతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేసిన పోలీసులు

# అకాల వర్షాలు,ఈదురు గాలులకు పంట నష్టం..శాస్త్రవేత్తల పరిశీలన

గార్లదిన్నె, మార్చి 20,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని కల్లూరు అగ్రహారం, ఇల్లూరు గ్రామాలలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలు, ఈదురు గాలుల కారణంగా వరి, మొక్కజొన్న, అరటి తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి, వ్యవసాయ పరిశోధన స్థానం, రేకుల కుంట నుంచి వచ్చిన డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ నారాయణస్వామి మరియు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మొక్కజొన్న పంటలో నేలవాలిన మొక్కలను నిటారుగా నిలబెట్టి ఊతం ఇవ్వాలని రైతులకు సూచించారు. అలాగే వరి పంటలో కిందపడిన వడ్ల పరిస్థితిని పరి శీలించి తగు జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ, మం డల వ్యాప్తంగా 38 మంది రైతులకు చెందిన సు మారు 8 హెక్టార్ల వరి, 33 హెక్టార్ల మొ క్కజొన్న పంటలు నష్టపోయి నట్లు ప్రాథమిక నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరి, విపిఏ శ్రీజ, విహెచ్ఏ సంయుక్తతో పాటు రైతులు పాల్గొన్నారు..



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

# జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఖుష్బు కొఠారిని కలసిన మానవ హక్కుల వేదిక నేతలు





అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఖుష్బూ కొఠారిని శుక్రవారం మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి సుబ్బన్న, జిల్లా అధ్యక్షుడు శశాంక మౌళి కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల స్థితి గతులపై ఇటీవల నిజ నిర్ధారణ చేసి రూపొం దించిన రిపోర్ట్‌ను వినతి పత్రంగా అందజేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో నెలకొన్న ఇరుకైన వసతి గదులు, భోజనశాలలు లేకపోవడం, మెస్ చార్జీలు పెంచక పోవడం, కాస్మోటిక్ చార్జీలు ఇవ్వక పోవడం, ట్యూటర్లను కేటాయించక పోవడం, బాలురకు స్నానపు గదులు లేకపోవడం, నీటి సమస్య, ఆర్.వో వాటర్ ఫిల్టర్‌లను బిగించకపోవడం, స్టడీహాల్‌లు లేకపోవడం, ప్రహరీ గోడలు నిర్మించక పోవడం, తగినన్ని నోటు పుస్తకాలు పంపిణీ చేయకపోవడం, ఉచిత రవాణా సదు పాయం కల్పించక పోవడం, తగినంత గాలి వెలుతురు లేకపోవడం, క్రీడా మైదానాలు లేకపోవడం, వార్తాపత్రికలు రాకపోవడం, ఉన్నత విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పించకపోవడం, తదితర అనేక మౌలిక సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# అకాల గాలి వాన వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పెట్టుబడి ఖర్చు ప్రభుత్వం ఇవ్వాలి - సిపిఎం నేతలు

అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో గత రెండు రోజులుగా అకాల గాలి, వాన వల్ల పంటలు నష్టపోయిన గ్రామాల్లో సిపిఎం ప్రతినిధి బృందం శుక్రవారం పర్యటించింది. నార్పల మండలం కేసేపల్లి, వెంకటాపురం గ్రామాల్లో నష్టపోయిన మొక్కజొన్న, చిక్కుడు పంటలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాం భూపాల్, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, ఆర్.కుళ్లాయప్ప, సిపిఎం మండల నాయకులు ఎం.ప్రభాకర్, రామాంజనేయులు, ఎర్రి నాగప్ప, ఇల్లూరు రామాంజనేయులు పరమార్శించారు. నష్టపోయిన రైతులు ప్రసాద్, పక్కీరప్ప, ప్రభాకర్ నుండి వివరాలు సేకరించారు.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాం భూపాల్ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం వచ్చిన అకాల వర్షం, ఈదురు గాలుల వల్ల జిల్లా వ్యాప్తంగా కళ్యాణదుర్గము, బెలుగుప్ప, ఉరవకొండ, ఆత్మకూరు, కూడేరు, బుక్కరాయసముద్రం, నార్పల తదితర మండలాలలో అరటి, బొప్పాయి, మొక్కజొన్న, మామిడి, వరి తదితర పంటలు నేలకూ లాయి. మరో నెలలో పంట చేతికి వస్తుందన్న మొక్కజొన్న పంట నేలరాల డం వలన ఎకరాకు రూ.40,000లకు పైగా పెట్టుబడులు నష్టపోయారు. పెట్టుబడి ఖర్చు కూడా వెనక్కి రాకపోవడంతో రైతుల తీవ్ర ఆందోళనలో వున్నారు. రైతుల వేదనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. పంటనష్టాన్ని నమోదు చేయాలని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటిస్తున్నారేగానీ ఇప్పటి వరకు అధికారులు రైతుల దగ్గరకే రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పంట పెట్టుబడులకు ఎలాంటి సహాయం లేకపోయినా అప్పులు చేసి భూమిని నమ్ముకొని పంటలు పెట్టి నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ గుర్తించా లని వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపడంతో పాటు నష్టపరిహారం గా రైతులు పెట్టిన పెట్టుబడి ఖర్చును పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామమాత్రపు రైతు భరోసా రైతులను ఆదుకోవ డానికి ఏ మాత్రం సరిపోదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవ డానికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లా డుతూ.. కేసేపల్లి గ్రామ రైతులు ప్రసాద్ తన 3.24 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు ఎకరాకు 40,000 పెట్టుబడి పెట్టి 1.5 లక్షలు నష్టపో యారన్నారు. మరో రైతు పక్కీరప్ప 5 ఎకరాల్లో రూ.2లక్షలు పంట కోసం పెట్టుబడి పెట్టారు. మరో నెలలో కూతకొస్తున్న మొక్కజొన్న పంట ఎందుకు పనికి రాకుండా పోయిందని ఆవేదన గుర్తించుకోవాలని అధికారులను కోరారు. జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాలలో అకాల వర్షాల వల్ల రైతులు పంట చేతికి వస్తున్న దశలో దక్కకుండా పోయిందని అన్నారు ప్రభుత్వం తక్షణం ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ గా నష్టపోయిన ప్రతి రైతుకు ఇవ్వాలని అలాగే వాస్తవంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని కోరారు.



పంటను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

# 20 లక్షల మంది యువతకి ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ

బుక్కరాయసముద్రం మార్చి 20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల పై యువత సంతోషంగా ఉన్నారని 20 లక్షల మంది యువతకి ఉపాధి కల్పన కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బండి ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లడుతూ నారాలోకేష్ గతంలో యువగళం పాదయాత్ర చేసే సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే క్రమంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. అధికారం చేపట్టినప్పటినుండి రెండవ సారి జాబ్ క్యాలెండర్ విడుదలచేశారు. గత ప్రభుత్వ చీకటి పాలనకు పూర్తిభిన్నంగ కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. అందుకు నిదర్శనం ఉగాది పండుగ సందర్భంగా 10060 పోస్టుల జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. ఇందులో ముఖ్యంగా డిఎస్సీ, పోలీసు, ఎక్సైజ్, గ్రూప్‌వన్, గ్రూఫ్ టూ తోపాటు వివిదశా ఖల్లో ఉద్యోగ ప్రాధా న్యత ఇవ్వడం పై యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమల జాడ లేక నిరుద్యోగ యువత మోస పోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే 6,28 లక్షల ఉద్యోగాలు యువతకి కల్పించి ందన్నారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం యువతకు అండగా నిలిచిందన్నారు.



టిడిపి జిల్లా ఉపాధ్య క్షుడు

# అకాల వర్షాలకు ఈదురు గాలులకు నష్టపోయిన రైతులకు తక్షణమే ఆదుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో ఏవో అలెగ్జాండర్‌కి విన్నవించిన..
## - రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

జిల్లాలో నిన్న మొన్న కురిసిన ఈదురు గాలులకు కోట్లాది రూపాయలు నష్టము జరిగిందని 14 మండలాలలో అరటి మామిడి టమోటా మొక్కజొన్న తదితర పంటలు నష్టపోవడం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కష్టపడి పంటలు పెడితే వారి పంటలు చేతికి వచ్చే సందర్భంలో అకాల వర్షాలకు పంటలు నష్టపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని జిల్లాలో అన్ని పంటలకు దాదాపు కోట్లలో నష్టం జరిగిందని కావున వెంటనే ప్రభుత్వం సంబంధిత ఉద్య వన శాఖ వారిని వ్యవసాయ శాఖ వారిని రెవెన్యూ అధికారుల ఉద్యావన శాఖ వారిని వ్యవసాయ శాఖ వారిని రెవెన్యూఅధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఆమెరకు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారము. అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము బికెఎస్ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటరాముడు రవీంద్ర దుర్గాప్రసాద్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్స్ స్కూల్స్‌లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

2026-27కు సంబంధించి మోడల్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఆహ్వానిసున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రవేశాలు మెరిట్ ఆధారంగా నిర్వహించబడుతాయని, సీట్ల పరిమితి ఉన్నందున విద్యార్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవవాలని సూచించారు. అర్హతగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిఇఓ కోరారు.

# చింత కుంట మధు ఆధ్వర్యంలోరంజాన్‌తోఫా పంపిణీ

అనంతపురం సిటీ, మార్చి 20 ప్రభాతవార్త

వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చింత కుంట మధు ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని లక్ష్మినగర్‌లో 300 కుటుంబాలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రజల సహకారంతో మా తల్లి చింత కుంట సుశీలమ్మ రెండు పర్యయాలు కార్పోరేటర్‌గా ఎన్నికయ్యారన్నారు.

ప్రజల ఆశీస్సులు, వారు చూపిన ఆదరణ మరువలేనిదని, అందుకే తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతియేటా డివిజన్ పరిధిలో ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫాను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎ1 రఫీ, ఇదాయతుల్లా, ఇమ్రాన్, భూమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, పార్వేటి సురేష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫాను అందిస్తున్న చింతకుంట మధు

04ATP20_04ATP20.qxd 20-03-2026 PM 10:47 Page 1



# రైతులకు పంట నష్ట పరిహారం అందేలా కృషి చేస్తా - ఎమ్మెల్యే బండారు శ్రావణి

## - పంట నష్టాన్ని ముఖ్యమంత్రి దగ్గర వరకు తీసుకెళ్తా .. గురుకుల పాఠశాలలో - విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

నార్పల, మార్చి 20 ప్రభాతవార్త

నార్పల మండలంలో 18వ తేదీ రాత్రి కురిసిన అకాల వర్షానికి అరటి, మొక్కజొన్న , వరి పంటలు దెబ్బతినడంతో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శుక్రవారం పంటలను అధికారులతో కలిసి పర్య టించి పంట నష్టం అంచనాలు వేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ నష్ట పోయిన రైతులకు పంట నష్టం అంచనా ను జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపు తామన్నారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు పంటను పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం వల్ల మార్కెటింగ్ సమస్య ఏర్పడిందన్నారు. రైతును ఆదుకొనుటకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణా ళికలు సిద్ధం చేస్తుందన్నారు. రైతులకు ఇన్సూ రెన్స్‌తో పాటు సంవత్స రానికి రూ.25,000 వారి ఖాతాలో జమ చేస్తుం దన్నారు. హార్టికల్చర్‌లో ఉచిత పథకాలను రైతులకు పంపిణీ చేస్తుందన్నారు. వ్యవసా య రంగంలో కూటమి ప్రభుత్వం పెను మార్పులు తీసుకొస్తుం దన్నారు. నూతన పద్ధతులు పాటించి రైతులకు ప్రకృతి వైపరీత్యాలపై పూర్తి అవగా హన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులలు నూతన పోకడ లతో ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయుటకు రైతుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ప్రస్తుతం దెబ్బతిన్న పంటలకు కూటమి ప్రభుత్వం అరటికి హెక్టర్‌కు 35000, వరికి 25 వేల రూపా యలు, మొక్కజొన్నకు 15వేల రూపాయలుచొప్పున పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పంట 33శాతం దెబ్బతింటే ఆ రైతుకు కూడా బీమా వచ్చేలా చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుం దన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంట పెట్టకపోయినా పంట పెట్టినట్లు ఈక్రాప్ చేయించి అత్యధిక శాతం నష్టపరిహారం జాబితా పెంచారని దీంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ప్రస్తుతం రైతులు గమనించాల్సింది ఏమంటే రైతు ఏ పంట వేస్తే ఆ పంట మాత్రమే ఈ క్రాప్ చేయించాలని దీంతో ఖచ్చితమైన జాబితా ఉంటుందన్నారు. నార్పల మండలంలో బండ్లపల్లి, గంగనపల్లి, గొల్లపల్లి ఇతర గ్రామాల్లో అరటి, వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయన్నారు. అధికారులు హార్టికల్చర్ అగ్రికల్చర్ రెవెన్యూ శాఖ ఎన్జీరంగా విశ్వవిద్యాలయ సైంటిస్టులు టీమ్ గా ఏర్పడి పంట నష్టం అంచనాలు వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కాకుండా కూటమి ప్రభు త్వంలో మార్చి వరకు హెచ్ ఎల్ సి నీరు వచ్చేలా చర్యలు తీసుకు ఒదామన్నారు. అనంతరం బి. పప్పూరు గురుకుల పాఠ శాలలో డొక్కా సీత మ్మ భోజన పథకాన్ని పరిశీలించారు. వంటశాల గది పరిశుభ్రంగా లేకపో వడంతో సిబ్బందిపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. నిర్లక్ష్యం గా వ్యవహరించిన సిబ్బంది పై షోకాజ్ నోటీస్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడు, మండల టిడిపి నాయ కులు ఆకుల విజయ కుమార్ బాబు, రేకలకుంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ శంకర్, ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నటరా జన్, వ్యవసాయ అధికారి చిన్న వీరస్వామి, ఉద్యానవనాధికారి నెట్టికంటయ్య, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి,ఎంపీడీవో మమతా దేవి, సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

# ఉద్యోగాల కల్పన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంతోనే సాధ్యం

## - మంత్రి నారాలోకేష్ ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన

రామగిరి, మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా ఉద్యోగాల కల్పన జరగాలన్నా అది ఒక ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ తాజాగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉగాది సందర్భంగా ఇచ్చిన కానుకగా ఆమె అభివర్ణించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో నారాలోకేష్ నిరుద్యోగుల సమస్యల గురించి తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక ప్రణాళికాబద్ధంగా ఉద్యోగాలు కల్పన జరుగుతోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల్ని ప్రాధాన్యతల వారిగా భర్తీ చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. అలాగే దేశ విదేశాల్లో పర్యటిస్తూ పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. దీని వలన ఈ 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు రూ.23లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా వివిధ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయ న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు.

గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా అని నిలదీశారు. ఇప్పుడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తు ఒదన్నారు. పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. ఇందులో కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో నియామకాలు చేపడుతుం దన్నారు. అభ్యర్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా మంత్రి నారాలోకేష్ చర్యలు తీసుకుం టున్నారన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో కనీ సం ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా అని ప్రశ్నించారు. అసలు ఆ యన పాలనలో రాష్ట్రానికి పరి శ్రమలు రావాలంటేనే భయ పడే పరిస్థితి ఉండేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రాప్తాడుకు జాకీ పరిశ్రమను తీసుకొస్తే ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వంలో కమీషన్ల కోసం ఆ సంస్థను వెళ్లగొట్టారన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక అదే స్థానంలో రేమాం డ్స్ సంస్థను తీసుకొచ్చామన్నారు. ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యలే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు కూడా చూశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యువతకు ఒక నమ్మకం ఏర్పడిందని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశా లుంటాయన్న భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ కల్పిస్తున్నారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# ముస్లిం మైనార్టీ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్

పుట్టపర్తి టౌన్, మార్చి 20, ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీ ప్రజలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు నియోజకవర్గంలో రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ముస్లిం ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలి యజేశారు. ముస్లిం మత పెద్దల సూచన మేరకు నెలవంక దర్శనం అనం తరం ముస్లింలు శనివారం రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ముస్లిం మైనార్టీ ప్రజలు రంజాన్ మాసం లో ఎంతో పవిత్రంగా భావించి కఠోర దీక్షలతో ఉపవాసం ఉండి ప్రార్థనలు కొనసాగించారు. అలాం టి ఈ పవిత్రమైన రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా ప్రతి ముస్లిం కుటుంబాలు ఘనంగా జరుపు కుంటా రని తెలిపారు. ముస్లిం మై నార్టీల అభివృద్ధికి పాటు ప డు తున్న ముఖ్యమం త్రి చంద్రబాబు నా యుడుకు అల్లా ఆశీ స్సు లు ఎల్ల ప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ఏపిని మత్తాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్ దే..!

## - 20 నెలల కూటమి పాలనలో నిరుద్యోగులకు 6.28లక్షల ఉద్యోగాలు - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మార్చి 20 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకు 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాట తప్పి యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికా రంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి యువత మత్తుకు భానిస అయ్యే విధంగా మత్తాం ధ్రప్రదేశ్‌గా తయారు చేశారన్నారు. జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఉమ్మడి అనంతపురం జిల్లాలో వచ్చిన జాకీ పరిశ్రమ కూడా వెనక్కి పోయిన ఘనత ఆ పార్టీదే అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని, ఆయన పాలనలో ఎన్‌సిఆర్‌పి విడుదల చేసిన జాబితాలో రాష్ట్రంలో ఉపాధిలేక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డా రని ఆరోపించారు. ఇది జగన్ రాష్ట్రానికి అందించిన ఆల్‌టైం రికార్డు అన్నారు. 20 నెలల కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించారని, దీంతోపాటు 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా విద్య, రక్షణ శాఖ నియామకాలు జరిగాయని, గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. యూని వర్సిటీలో 1500 అధ్యాపక పోస్టులు భర్తీ చేశామన్నారు. గత ప్రభుత్వ హ యాంలో నియమించిన అరకొర నియామకాలు గ్రూప్-1 వంటి పోస్టుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిన పరిస్థితి ఉందని, వీటిపై న్యాయ స్థానాలు కూడా తప్పు బట్టిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున మెగా డిఎస్సీ, కానిస్టేబుల్ నియామకాల్లో ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా జరిగిందన్నారు. అర్హులైన యువతకి అందల మెక్కి ంచాలన్న ఉద్దేశ్యంతో కూటమి ప్రభు త్వం పని చేస్తోందన్నారు. నిరుద్యో గులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌కు జాబ్ క్యాలెండర్ విడు దల చేసి మరోసారి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిరుద్యోగ యువ తకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి యువత అండగా నిలవాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# అలరించిన ఆంధ్ర యువత నృత్య రూపకం

పుట్టపర్తి రూరల్ మార్చి 20 ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంత నిలయంలో ఆంధ్ర యువత చేత నిర్వహించిన నృత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది. ఉగాది సందర్భంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహి స్తున్న ఉగాది వేడుకలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆంధ్ర యువత పురుషుల విభాగం వారి నిర్వహించిన సాయి స్ఫూర్తి అనుగ్రహ దీప్తి అను నృత్య రూపకం చూపరులను ఎంతగా నో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అరణ్యవాసమున కేగు రాగుముని ఘట్టం, గరుక్మంతుని ఘట్టం, మహావిష్ణు ఘట్టాలు చూపులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమం ద్వారా నేటి ఆధునిక సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను సాయి సంస్థల ద్వారా ఎలా నివృత్తి చేసుకోగలము అన్న సందేశాన్నిస్తూ రుద్రరూపకం ప్రదర్శించారు. అనంతరం సత్యసాయి భజన గీతాలు భక్తి పాటలతో ఉగాది వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్రం నుంచి విచ్చేసిన వందలాది యువత, సత్యసాయి సేవాదళ్ సభ్యులు సాయి విద్యార్థులు పాల్గొన్నారు.



వైకుంఠ ప్రవేశం లోని ఒక సన్నివేశం



సత్య సాయి మహా సమాధి చెంత సాయి యువ

# క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేద్దాం

## సంక్షేమంతో ప్రజల మనసులు గెలవండి - పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కాలవ దిశా నిర్దేశం

రాయదుర్గం మార్చి 20 ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడితేనే భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు హితోపదేశం చేశారు. వార్డుల్లో తిరుగుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపథ్యం చేసి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమంతో ప్రజల మనసులు గెలవడానికి శ్రమించాలన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తాజామాజీ కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, అధికార పక్షంలో పని చేస్తున్నప్పుడు ఎవరి హోదాకు తగ్గ స్థాయిలో వారికి ఒత్తిళ్లు తప్పక ఉంటాయని గుర్తు చేశారు. మనస్థాయికి తగ్గ ఇబ్బందులు మనకు ఉంటే, ముఖ్యమంత్రి స్థాయికి తగ్గ ఇబ్బందులు, ఒత్తిళ్లు ఆయనకు ఉంటాయన్నారు. మరోవైపు ప్రభుత్వం చేయాలనుకున్న పనులను వైకాపా దుష్ట శక్తులు అనునిత్యం అడ్డుకునే ప్రయత్నం చేస్తూనే ఉంటాయన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో పాటు ప్రత్యర్థుల సవాళ్లను, అవరోధాలను అధిగమిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేయాలనుకున్న మంచి పనులు చేస్తూ... చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తోందన్నారు. నియోజ కవర్గ స్థాయిలో ఏ ఏ రంగాల్లో ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తాను ఏ విధంగా అయితే చర్యలు తీసుకుం టున్నానో.. మీమీ వార్డుల పరిధిలో మీరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. కనీసం వారానికి మూడు, నాలుగు రోజులైనా రోజుకు రెండు గంటల పాటు వార్డు ల్లో తిరగడానికి సమయం కేటాయించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ అందుతున్నాయో..? లేదో..? విచారించాలన్నారు. ఎక్కడైనా నిజమైన అర్హులకు అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. రాయ దుర్గం పట్టణంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు ముమ్మ రంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా అంతర్గత రహదా రులు, సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు, మంచినీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాటు లాంటి అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వార్డుల్లో అవసరమైన పనులను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా అభివృద్ధికి దోహదపడాలన్నారు. అప్పుడే ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగిం చటానికి వీలవుతుం దన్నారు. స్థానిక సంస్థలకు త్వరలో ఎన్ని కలు జరిగే అవకాశం ఉన్న నేప థ్యంలో మీ మీ వార్డుల పరిధిలో విస్తృ తంగా పర్యటించి ప్రజలతో మెరుగైన సంబంధాలు కొనసాగించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తప్పక అన్ని స్థానాల్లో విజయం సాధించే విధంగా బలం పుంజు కోవాలన్నారు. అప్పుడే తనతో పాటు అందరికీ ఎలాంటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, బండి భారతి, నటకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, పూజారి తిప్పయ్య, సంపత్ కుమారి, ఉమ, సుమలత, వేణు, కరెన్న,భలే శంకర్, పోరాళ్ల ధనర్జున, ఆనంద్, వై. వెంకటేశులు, గుద్దిటి లోకేష్,ఆటో వెంకటేశులు,ఖలందర్, ఎల్లప్ప, రాజశేజర్ తదితరులు పాల్గొన్నారు.



తెదేపా నాయకులతో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

# కదిరిలో ఈద్గా ఖబరస్తాన్‌లో రూ.55లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, ఐమాక్స్ లైట్ల ఏర్పాటు

## - దీర్ఘకాలిక సమస్య పరిష్కారంపై హర్షం వ్యక్తం చేసిన మైనార్టీలు - కదిరి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన ముస్లిం మత పెద్దలు

కదిరి, మార్చి 20 ప్రభాతవార్త

కదిరిలో ఈద్గా ఖబరస్తాన్‌లో దీర్ఘకాలిక సమస్యలను ఇచ్చిన మాటకు కట్టుబడి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిష్కరించారు. రూ.55 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ఐమాక్స్ లైట్లు ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కావడం పట్ల ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈద్గాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించామని, గతంలో నిర్మించిన షాదీ మహల్‌ను పూర్తిగా అందుబాటు లోకి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాన్నారు. 2నెలల్లో షాది మహల్‌ను పూర్తి చేస్తానని ము స్లింలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముస్లిం పేద ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను సన్మానిస్తున్న మైనార్టీ సోదరులు

# 'రంజాన్'కు మౌళిక వసతులు కల్పిస్తాం

## - ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త

రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనా మందిరాల వద్ద మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

శుక్రవారం ఆయన రంజాన్ పండుగ సందర్భంగా అశోక్‌నగర్‌లో వున్న ఈద్గా మైదానంలో వేలాది మంది ప్రార్థ నలు నిర్వహించడం ఆనవాయితీ అని, ఇటీవల కురిసిన వర్షం వల్ల మైదానం బురదమయమైన నేపథ్యంలో ఆయన మున్సిపల్ అధికారులతో పాటు మసీ దుల ముతవల్లీలతో ఆ ప్రాంతాన్ని సందర్శించి ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం హెచ్ ఎల్‌సి కాలనీలో వున్న మసీదు ప్రాంతాన్ని పరిశీలిం చారు. ప్రార్థనలకు వచ్చే వారికి పార్కింగ్, మంచినీరు, ట్రాఫిక్ తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో టిడిపి మైనార్టీ నాయకులు సాలార్‌బాషా, గౌస్ మోహిద్దీన్, ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.ఎం.షకీల్ షఫీ, సైఫుద్దీన్, ఫిరోజ్ అహమ్మద్‌లతో పాటు నగర అధ్యక్షుడు సుధాకర్ యా దవ్, సాకే లక్ష్మీ నరసింహాతో పాటు నగర పాలక సంస్థ సూపరి ంటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసిం హా తదితరులు పాల్గొన్నారు.



ఈద్గా మైదానంలో ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, మతపెద్దలు

# జాబ్ క్యాలెండర్ విడుదల యువత భవిష్యత్‌కు భరోసా

## -టిడిపి జిల్లా అధ్యక్షులు పూలనాగరాజు

అనంతపురం మార్చి20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు భరోసా కల్పిస్తూ ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను విడదల చేసి నిరుద్యోగులకు ఉగాది పండుగ రోజు కానుకగా ఇవ్వడం ఎంతో అభినందనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎపిఎస్ఆర్టీసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. శురకవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టమైన కాలపరిమితితో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిందని, ప్రధానంగా పోలీస్ శాఖకు పెద్దపీట వేసిందని, అలాగే డిఎస్సీ, కళాశాలల్లో లెక్చరర్ పోస్టులు, యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకు ఒదన్నారు. నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా, ఇప్పటికే వివిధ రంగాల్లో 6,28,347 ఉద్యోగాలు కల్పించిన ఘ నత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం 20నె లల్లో నిబద్ధతతో కూడిన పాలన అందిస్తోందని, గత వైఎస్ జగన్ ప్రభు త్వంలో జాబ్ క్యాలెండర్ ఊసేలేదని, పరిశ్రమలు రాకుండా చేసి లక్షలాది మంది యువత భవిష్యత్‌ను అంధకారం లోకి నెట్టారని ఆయన విమర్శించారు.



టిడిపి జిల్లా అధ్య క్షులు పూల నాగ రాజు

# పురం ప్రజలకు మెరుగైన సేవలు - స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ బాధ్యతలు

హిందూపురం మార్చి 20 ప్రభాతవార్త సత్యసాయి జిల్లాలో పెద్ద పట్టణమైన హిందూపురం లో ప్రజలకు తాగునీరు, శానిటేషన్, ప్రజారోగ్యం మొదలగు అంశాల్లో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. హిందూపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా శుక్రవారం సాయంకాలం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఆరు నెలలుగా హిందూపురం మున్సిపాలిటీలో సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తూ అవగాహన ఉందని చెప్పారు. అనుభవం ఉన్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఇక్కడ ఉన్నారని, ప్రజలతో సమన్వయం చేసుకొని అన్ని విభాగాలతో కలిపి మును ముందు మరింత మెరుగైన పాలన అందిస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించేందుకు దృష్టిసారిస్తామన్నారు. తదుపరి కార్యాలయం వివిధ విభాగా లపై ప్రాథమికంగా సమీక్ష చేశారు.

# గరికపాటి వాక్యాలపై ఆగ్రహ జ్వాలలు

( మొదటి పేజీ తరువాయి ) విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి.ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి:ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామిప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం పై గరికపాటి చేసిన అవమానకర వ్యాఖ్యలను ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన లక్షలాదిమంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కేవలం ఆహారం మాత్రమే కాదు అది వారి ఆరోగ్య విద్యాబాసం. భవిష్యత్తుకి బలమైన ఆధారం. అలాంటి కీలకమైన పథకంపై విద్యార్థులు కేవలం కోడుగుడ్డు కోసమే పాఠశాలలకు వస్తున్నారని, చదువు విద్య అయిపోయిందని ఆయన వ్యాఖ్యానించడం విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే కాకుండా సమాజంలో అసమానతులను మరింత పెంచే చర్యగా పరిగణించాలి.

గరికపాటి చేసిన వాక్యాలు విద్యార్థుల ఆత్మ గౌరవా న్ని కించపరచడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల స్థితి గతులపై, పథకం యొక్క ప్రాథమిక ఉద్దేశంపై ఆయనకున్న అవగాహన రాహిత్య అని ప్రతిభంది స్తుంది. విద్య అనేది ప్రతి ఒక్కరికి హక్కు. ఆ హక్కును వినియోగించే విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం ఒక ముఖ్యమైన సంక్షేమ చర్య. దానిని అవమానించడం అనేది సమాజంలోని బలహీన వర్గాలపై మరియు వారి ఆహార అలవాట్లు పై చేస్తున్న దాడి చేస్తూ విద్యావ్యవస్థలో ఆర్ఎస్ఎస్ కాషాయీకరణ ఎజెండాను చూపించడమే భారత రాజ్యాంగ కల్పించిన విద్యా హక్కు చట్ట అమలు బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉంటుంది.అందులో భాగంగానే విద్యార్థులు విద్యాభ్యాసానికి అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అందుకు అనుగుణంగానే పాఠశాలలో చదివే విద్యార్థు లకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. అటువంటి పథకాలకు కూడా అసలు ఎందుకు అందించాలని గరికిపాటి వ్యాఖ్యానించడం సిగ్గుమాలిన అహంకారి ధోరణితో బలహీనవర్గ వారికి విద్యను దూరం చేసే చర్యగా చూడాలి. గరికపాటి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో తెలుగు రాష్ట్రాల లో మీరు ఎక్కడికి వెళ్లినా ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర సనలు తప్పవు. తక్షణమే రా ష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ విషయంపై స్పందించి విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై అవమానకర వాక్యాలు చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా ము. ఆంధ్ర రాష్ట్ర స్థితిగతుల మీద ఏమాత్రం అవగాహన లేని గరికపాటి..ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఓబులేసు రాష్ట్రంలో మధ్యా హ్నం భోజనాన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి కారణమైన మోలిక స్వరూపం గురించి తెలియక మాట్లాడుతున్న మాటలివి. ఈ రాష్ట్రంలో 80 శాతం మంది కరువు పీడిత బాధితులుగా తమ కుటుంబ పోషణ కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్న దుస్థితి తెలుసుకున్న ప్రభుత్వాలు కనీసం కుటుంబానికి న్యాయం చేయకపోయినా, దేశ భవిష్యత్తు కి దిక్సూచి గా మారే బావి భారత పౌరులకు కనీసం ఉచిత విద్య అందించే క్రమంలో వారి తల్లిదండ్రులు వారి చెంత లేనటువంటి పరిస్థితిని గుర్తించి వారికి భోజన వసతిని కల్పించి మరీ నిర్బంధంగా వాళ్లకు విద్యని అప్పజెప్పే ఒక బృహత్కరమైన కార్యక్రమం. వాస్తవ పరిస్థితుల్లో తెలియని గరికపాటి దుర్మార్గంగా ఆదిపత్య భావజాలాన్ని ప్రదర్శిస్తూ ,ఎక్కడ ఈ విద్యార్థులు జ్ఞానాన్ని ఆర్జించి తమబోటి వారు బోధిం చఅజ్ఞానాంశాలని సత్యదూరమైన అంశాలని గ్రహించి వారి స్వయం ప్రకటిత ధనార్జనని ప్రశ్నిస్తారనే వారి మోలిక వసతుల కల్పనని వ్యతిరేకిస్తూ ఇలాంటి తప్పుడు మాటలని ప్రకటిస్తున్నటువంటి నేపథ్యాన్ని ఎన్‌హెచ్ యు వై వ్యతిరేకిస్తుంది. మిస్టర్ స్వయం ప్రకటిత అవధాని గరికపాటి మీ మాటల ద్వారా మీకు ఉన్నటు వంటి జ్ఞానమేంటో ఈ రాష్ట్ర ప్రజానీకానికి తేటతెల్లమైంది. ఏదో నాలుగు పుస్తకాలను చదివి వాటిని వల్లభయడంతోనే విజ్ఞానవంతులని, మేధావులని, దైవాంశ సంభూతులని ప్రకటించుకునే మీ నైమాంస ఏదైతే ఉందో అది ఈ మాటలతో నీకు ఉన్నటువంటి జ్ఞానమేపాటిదో ఈ రాష్ట్ర ప్రజలకు అర్థమయి ంది.ఇప్పటికైనా మీ ఆధిపత్య భావజాలాన్ని, మనువాద భావజాలాన్ని విడనాడితే మంచిది. లేని పక్షంలో మీకు తగిన గుణపాఠం చెప్పటానికి ఎన్ఎస్ యు వై సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము.



కుల్లాయి స్వామి



ఓబులేష్